కథ

# లాస్ట్ నైట్

సూరేపల్లి విజయ



**కథా కాలం.....**
**బిగ్ బ్యాంగ్ ప్రయోగం జరగడానికి ఒక రోజు ముందు.**
**09-09-2008.**
**సమయం రాత్రి తొమ్మిది గంటల తొమ్మిది నిమిషాలు. చిత్ర లేఖ చిత్రంగా విచిత్రావస్థలో వుండి పోయింది.**
**మూడు వందల అరవై అయిదు రోజుల స్తబ్ధత. ముప్పయి నిమిషాల్లో కోరికల కొలిమిలో కా..లి... పో...తో...న్న...ట్టు అనిపిస్తోంది.**
**అవున్మరి... ఆలస్యంగా ఆ వేళ్టి పత్రిక చూసింది. అప్పటికి అరగంట క్రితమే టీవీల్లో చూసింది. ఆ భయం... ఆమెలోని నిరాసక్తతను శృంగారమయంగా చేసినట్టు అనిపించింది.**

తెల్లవారితే బిగ్ బ్యాంగ్ ప్రయోగం...

జనంలో కలకలం... కొందరు ఇష్టమైన పిండి వంటలు చేసుకున్నారు. మరికొందరు ఇళ్ళలోనే వుండి పోవాలని నిర్ణయించుకున్నారు. పిల్లలను ఆ వేళ్టికి స్కూళ్ళు మాన్పించారు. రోడ్లు క్రమక్రమంగా నిర్మానుష్యమై పోతున్నాయి.

రే... పు... వుం...డ...దా?

ఒప్పుడు స్కైలాబ్ భయం వణికించింది. ఇప్పుడు బిగ్ బ్యాంగ్ భయపెడుతోంది. అది కాదు ఆమె భయం... ఎట్లాగు చనిపోక తప్పదు.

అలాంటప్పుడు... మూడు వందల అరవై అయిదు రోజులుగా పేరుకుపోయిన జడత్వాన్ని వదిలేస్తే... వదిలేస్తే... దూరంగా వున్న రెండు తనువులను పెనవేస్తే... పోనీ... పోతేపోనీ భయాలు... బిడియాలు.... ఏం కాబోలు... సంకెళ్ళు తొలగి పోనీ... తెగిపోనీ తన ఒంటి మీది అచ్చాదనలు అయ్యయ్యో అనకుండానే నేల మీదికి జారిపోనీ... ఆ అచ్చాదనలు దీనంగా చూస్తే చూడనీ. డోంట్ కేర్.

***

అవినాష్ ఆశ్చర్యంగా భార్య వంక చూసాడు. ఆ తర్వాత అపనమ్మకంగా అడిగాడు. నువ్వు చెప్పేది నిజంగా నిజమేనా? అది ఆశ్చర్యంలో నుంచి ఆనం దానికి ట్రాన్స్‌మిట్ అయిన ఫీలింగ్.

''అవును'' భర్త దగ్గరికి వచ్చి అతని గుండెల్లో తలపెట్టి అతన్ని చుట్టేసి అంది.

ప్రొవలేటింగ్‌గా కనిపించే భార్య అందాల తాలూకు స్పర్శను అనుభవిస్తూ విస్మయానందాన్ని అనుభూతిస్తూ సంవత్సరం వెనక్కి వెళ్లాడు.

***

పెళ్ళయిన మొదటి రోజు... మొదటి రాత్రి... పడగ్గదిలో ఫస్ట్ నైట్ అలంకరణల మధ్య, సిగ్గు, బిడియాల మధ్య కాకుండా భయం జడత్వాల మధ్య బేలగా కూచొన్న చిత్రలేఖ.

''మనం శారీరకంగా ఒకటి కాకుండా, ప్రేమగా వుండలేమా?'' చిత్రలేఖ ప్రశ్న.

అది భయమో... అమాయకత్వమో... ఫోబియానో...

''ఏం... భయమా?'' లాలనగా అడిగాడు భార్య భుజమ్మీద చేయేసి.

నీ... ఫొ... బి... యా...

ఈ వ్యాధి వున్న వాళ్ళు మంచంపై పడుకోవడానికి భయ పడతారట.

''పోనీ... మనం నేల మీద అదే మంచమ్మీద కాకుండా పడుకుందామా?'' అడిగాడు అవినాష్... అది తన అమాయకత్వామా? ఒక్క క్షణం అనిపించింది అతనికి.

''ఊహు... అసలు మనం 'అది' లేకుండా కలిసి వుండలేమా?''

మళ్ళీ అవినాష్‌కు మరో విషయం గుర్తొచ్చింది. 'స్త్రీ ప్రేమకోసం భర్తకు సెక్స్‌ను అందిస్తుంది. అదే పురుషుడు సెక్స్ కోసం భార్యను ప్రేమిస్తాడు'' తను తప్పు చదివాడా? లేదా అది నిజమా... తన భార్య అనుమానం కూడా ఇదేనా?

''చిత్రా... నాకు నువ్వు అంటే చాలా యిష్టం... సెక్స్ మన మధ్య ఫెవికాల్ లాంటిది'' అతనికి తన భావాలను ఎలా గొప్పగా చెప్పాలో తెలియదు. తను చాలా చెత్తగా పోల్చి చెప్పాడా? మళ్ళీ తన మీద తనకే డౌట్.

''ఏం ఫెవికాల్ లేకపోతే మన బంధం అతుక్కోదా?'' అది చిత్రలేఖ రిటార్డ్... రిగ్రేట్ అర్థం కాలేదు అవినాష్‌కు.

తన భార్యకు ప్రెగ్నెన్సీ అంటే భయమా?

ఒక రకమైన ఫోబియా వుంటే ప్రెగ్నెన్సీ భయంతో దూరంగా వుంటారు. లేదా ప్రిజిడిటీనా? మంచి సైకియాట్రిస్ట్‌కు చూపించాలి... అదే విషయం చెబితే అంటే నాకు మెంటల్ అని డిసైడై పోయారా? అని ఫీలయింది చిత్రలేఖ.

పెళ్ళయిన రోజు... ఫస్ట్‌నైట్... ఇలాంటి పరిస్థితి అంతరిక్షవాసులకు కూడా రాకూడదు అనుకున్నాడు అవినాష్.

అలా మొదటి రాత్రి అర్థం చేసుకున్నాడు... రెండవరాత్రి ఓపిక పట్టాడు.... మూడవ రాత్రి భరించాడు... ఆ తర్వాత దాన్ని అలవాటు చేసుకున్నాడు (భరించడాన్ని)

చిత్రలేఖ ఆ ఒక్క విషయంలో మినహాయిస్తే అంతా బాగానే వుంటుంది.

దగ్గరికి వస్తుంది, కలిసి తనతో స్నానం చేస్తుంది. కౌగిలించుకున్నా ఏమనదు. కానీ 'అసలు' దగ్గరే

అడ్డు చెబుతుంది. ఎంతో ట్రయ్ చేసాడు. ఇంటర్నెట్‌లో 'పోర్నో' సైట్స్ చూపించాడు. బుక్సు చదివించాడు... ప్రబంధాలను తనకు తెలిసిన భాషలో ట్రాన్సిలేట్ చేసాడు. అన్నింటినీ బుద్ధిగా చూసి చదివి విని 'ఆ ఒక్కటి వద్దు' అంటుంది.

విసిగివేసారి తనకీ జన్మకింతే... అనుకొని మిన్నకుండి పోయాడు అవినాష్. అట్లాంటి అవినాష్ ఈ రోజు భార్యలో వచ్చిన మార్పు చూసి షాకయ్యాడు స్వీట్ షాక్... రొమాంటిక్ ప్రకంపనం.

***

''వైజాగ్ నుంచి మా సిస్టర్ ఫోన్ చేసింది. రేపు బిగ్‌బ్యాంగ్ ప్రయోగం జరిగాక మనం ఇక బ్రతకమటగా... తను వాళ్ళ పిల్లలను స్కూలుకు కూడా పంపించడం లేదట.

విజయవాడ పిన్ని ఫోన్ చేసింది. మా బాబాయికి యిష్టమైన వంటలన్నీ చేసి పెడుతుందిట. రేపు మనం వుంటామో లేదో అని భయపడుతోంది. మా ఫ్రెండ్ అనసూయ ఈ రాత్రంతా లక్షొత్తుల నోము చేసుకుంటుందట. మన పక్కింటివాడ నగలన్నీ పెట్టుకునే చచ్చిపోతుందిట.'' ఇలా తనకు తెలిసిన వాళ్ళ లిస్ట్ చెబుతూ చివరికి మొగుడి గుండెల మీద వున్న వెంట్రుకలను చేత్తో సుతిమెత్తగా టచ్ చేస్తూ చెప్పింది చిత్రలేఖ.

''నేను మాత్రం సంవత్సర కాలంగా నా పిచ్చితనాన్ని, మొండితనాన్ని భరించిన మీ కోసం అన్నీ వదిలేసి మీలో కలిసి పోవాలని నిర్ణయించుకున్నాను'' అంది గట్టిగా మొగుడ్ని చుట్టేసి.

***

రాత్రి పది గంటల ముప్పయి నిమిషాలు.

పూలు, పండ్లు, అగరొత్తుల సువాసనలు... మల్లెపూల కాంబినేషన్ కామనే.



వీటన్నింటి కన్నా మించి చిత్రలేఖలో రొమాంటిక్ ఫ్లేవర్ కనిపిస్తోంది. వైట్ కలర్ మీద బ్లాక్ స్టార్స్‌ని కలగలిపిన శారీలో బ్లూ కలర్ నీలి బల్బు మసక వెలుతురులో మొగుడి కౌగిలిలో.

***

ఆమె ఒంటి మీద ఏ అచ్ఛాదనా లేదు... అయినా బిడియ పడలేదు. ఇష్టపడింది. తన అనాచ్ఛాదిత శరీరమ్మీది అతని పెదవులు రాస్తోన్న రొమాంటిక్ స్టోరీకి తనో అందమైన శిల్పంలా మురిసి పోతోంది.

అతని చేతల 'శైలి' ముందు మోకరిల్లి పోతోంది. అతని స్పర్శ చేసే కథన కవాతును శృంగార వందనంగా స్వీకరిస్తోంది వాహ్‌వావ్!

''లా.. స్ట్... నై...ట్''.

శరీరమంతా శృంగార భావోద్వేగంతో స్వేదమయ మవుతుండగా అనుకుంది చిత్రలేఖ.

బిగ్ బ్యాంగ్ ప్రయోగం తర్వాత ఈ ప్రపంచంలో మన ఉనికి వుండదా!

ఆ క్షణం అతని చేతులు ఆమె మనో శరీరాలను శృతి మీటుతూనే వున్నాయి. మెదడు ఆలోచిస్తూంది. పెదవులు కదులుతున్నాయి.

బి....గ్... బ్యాం....గ్... ఈ ప్రయోగం జరిగితే...

శాస్త్రవేత్తలు చెబుతున్నట్టు ఈ విశ్వ ఆవిర్భావానికి జీవుల పుట్టుకకు సంబంధించిన సమాచారం వెల్లడవుతుందో... విమర్శకులు చెప్పినట్టు బ్లాక్ హోల్స్ (క్రిష్ణ బిలాలు) పుట్టుకొచ్చి మనమే లేకుండా పోతామో... రేపటిలోగా ఈ సృష్టి ఏమవుతుందో...

చిత్రలేఖ భయంగా మొగుడ్ని వాటేసుకుంది.

ఎక్కడో చదివింది గుర్తు చేసుకొని మరీ చెబుతున్నాడు.

బిగ్‌బ్యాంగ్ ప్రయోగం తర్వాత ప్రజల భయాలు మనోభావాలు చెబుతున్నాడు. అతడు చెబుతున్న కొద్దీ.... ఆమె మొగుడ్ని కరుచుకుపోతోంది. ఆ రాత్రి అంతా చిత్రలేఖ నిద్రపోలేదు... మొగుడ్ని నిద్రపోనివ్వలేదు. రెండు శరీరాల మధ్య ఉత్తేజభరితమైన ''మత్తేభం'' మత్తులో చిత్తయి పోయింది. రెండు చిత్రాల మధ్య, శృంగార పొత్తం ప్రబంధమే అయింది.

వాళ్ళ మధ్య దాంపత్య బంధం నిత్యనూతనమైంది. రతీ-మన్మధుల ఈర్ష్యకు గురైంది.

మొగుడి మొహమ్మీద వున్న స్వేదాన్ని తన పెదవులతో తొలగించింది. మూడు వందల అరవై అయిదు రోజులుగా అతనిలో వున్న కోరికలను ఒక్క రోజులో కాంపిన్సేట్ చేసింది. ఆమెలోని మరణ భయం... శృంగారోద్వేగాలకు ఊపిరిపోసింది. తనెందికిలా ఎన్నో రాత్రుళ్ళను... శృంగారోద్వేగాల పొత్తిళ్ళకు దూరంగా వుండి 'మిస్' చేసుకుంది.

చాలా మంది అమ్మాయిల సమస్య.

సెక్స్ అంటే భయం...

ఒక్కసారి ఆ అనుభవం భర్తకు అందిస్తే తన మీద మొహం మొత్తుతుందన్న భయమా? సెక్సు అంటే తనకే తెలియని భయం. ఇప్పుడా భయాన్ని బిగ్ బ్యాంగ్ భయం ఢీ కొట్టింది.

చాలు... ఈ తృప్తి చాలు... ఈ ఒక్కరాత్రి మొగుడితో అనుభవించిన ఈ రోమాంచితానుభవాల సెక్యూర్డ్ ఫీలింగ్ చాలు... చచ్చినా చావు భయం లేదు.

***

తెల్లవారు ఝామున భర్త నుంచి విడివడకుండానే అతడి తలకు తన గుండెను దిండుగా చేసి అడిగింది... 'లాస్ట్ నైట్' ఎలా వుంది? అని.

''పెళ్ళయిన సంవత్సరం తర్వాత జరిగిన ఫస్ట్ నైట్ లాస్ట్‌నైట్ భయంతో... బిగ్ బ్యాంగ్ ప్రయోగంలో ప్రోటాన్లు కాంతి వేగంతో ఢీ - కొంటే నువ్వు రొమాంటిక్ కలయికతో మనోవేగంతో శృంగారోద్వేగంతో నా మనోశరీరాలను ఢీ కొన్నావు... చాలా మంది అమ్మాయిల భయాలు, ఫొబియాలు అనే నిరాసక్తత తాలూకు మూలాలు మన లాస్ట్‌నైట్‌తో కనుగొన బడ్డాయి. అనుమానాలు బ్లాస్ట్ అయ్యాయి. ఫొబియాలు గాన్ విత్ ద ఎండ్'' ఓ చుంబన క్షతాన్ని ఆమె గుండెకు గిఫ్ట్‌గా అందించి చెప్పాడు అవినాష్.

***

10-09-2008

బిగ్ బ్యాంగ్ ప్రయోగం జరిగింది. విమర్శకుల భయాలు నిజం కాలేదు. ప్రపంచం నార్మల్‌గానే ఉంది.

10-09-2008 రాత్రి పది గంటల ముప్ఫయి నిమిషాలు.

అవినాష్ చిత్రలేఖ వంక చూసాడు.

''యాజిటీజ్‌గా అటు తిరిగి పడుకోనా?'' అడిగాడు బేలగా

''ఏం...'' అడిగింది మొగుడి వంక చూసి

''బిగ్ బ్యాంగ్ ఓవర్... ఏమీ కాలేదు... మళ్ళీ మన మధ్య నో డబ్బింగేగా?'

ఎలా వుందేంటి ఒళ్ళు.. అనే లెవల్లో చూసి మొగుడి ముందు మోకరిల్లి ''తెల్లవారితే మనం వుండమని... ఎలాగూ చావబోతున్నప్పుడు మనవైన అనుభవాలు ఎందుకు మిస్ చేసుకోవాలనుకున్నాను. నాలాంటి అమ్మాయిలకు ప్రిజుడిటీ భయమో, ఫొబియానో.. లేదా మీలాంటి అర్థం చేసుకునే భర్తలు దొరక్కా.... నిర్లిప్తంగా వుండి పోతారు.

ఇన్నాళ్ళు మీకు దూరంగా వుండి నాకు నేను వేసుకున్న 'దూరం' అనే శిక్ష రాత్రి తాలూకు 'దగ్గరితనం'లో దగ్ధమైంది. ఒక మన మధ్య నో దూరాలు.. ఓన్లీ... దగ్గరితనాలే'' అంది అతడి నడుం చుట్టేసి!

''చిత్రలేఖ... బిగ్ బ్యాంగ్ భయం కూడా ఒక ఫోబియానే అనుకో... బిగ్ బ్యాంగ్ భయానికి శాస్త్రీయమైన లాజిక్కు ఎలా లేదో... ఎలా మారి హిస్టీరియాలా ప్రపంచమంతా పాకిందో.. అలానే నీలాంటి కొందరమ్మాయిల్లో భయం వుంటుంది... ఆ భయం... లాస్ట్ నైట్‌తో గుడ్ నైట్‌గా మారి ప్రతి నైట్ 'ఫస్ట్ నైట్'లా ఎంజాయ్ చేయాలని చెబుతా ఉంది'' ఆమెను పొదవి పట్టుకొని చెప్పాడు అవినాష్.

''తెల్లారడానికి ఇంకా ఎనిమిది గంటలయింది... టైమెందుకు వేస్ట్ చేస్తారు'' అంది చిత్రలేఖ. డిటైల్డ్‌గా... రొమాంటిక్ నాన్ డిటైల్డ్‌ను అప్పజెబుతున్నట్టు.

మంచులా కరిగే కాలాన్ని పువ్వులా విచ్చుకునే భమాంచితానుభవాల్ని అనుభూతుల ఫ్రీజర్‌లో భద్ర పర్చుకొనడానికి వాళ్ళిద్దరు సమాయత్తమవుతున్నారు.

☆

చిరునామా:
సూరేపల్లి విజయ
ఫ్లాట్ నెం.107,
ఎస్.వి.ఎస్ శ్రీనివాసమ్ అపార్ట్‌మెంట్,
3-8-13/21/1, నెహ్రూనగర్,
రామంతాపూర్, హైదరాబాద్ - 13,
ఫోన్: 27033606, సెల్: 9246278265

# పార్వతి మెల్టన్ అవుట్? అనుష్కా ఇన్?



ప్రిన్స్ మహేష్‌బాబు హీరోగా, పార్వతి మెల్టన్ హీరోయిన్‌గా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో 'వధువు' సినిమా రూపొందుతున్న సంగతి విదితమే. అయితే ఇప్పుడు మహేష్ బాబు సరసన పార్వతి మెల్టన్ నటించడం లేదు ఆమెకు బదులుగా.'అరుంధతి'గా ఆంధ్రప్రదేశ్‌ను ఓ ఊపు ఊపుతున్న అనుష్కా ఆమె స్థానంలో హీరోయిన్‌గా అధికారికంగా ఖాయమైంది. ఉన్న పళంగా ఈ మార్పు ఏమిటా? అని ఆశ్చర్యపోకండి. పార్వతి మెల్టన్ తల్లి యుఎస్‌లో ఉంటోంది. ఆమె దగ్గరకు పార్వతి వెళ్లాల్సి రావడంతో ఈ మార్పు జరిగిందని అంటున్నారు. యుఎస్‌కు వెళ్లే సమయంలో పెద్ద ఎత్తున కాల్షీట్స్ ఇవ్వలేనని, వాటిని కుదించుకోమ్మని పార్వతి మెల్టన్ కోరినట్లు సమాచారం. అది కుదరకే చివరికి హీరోయిన్‌నే మార్చారని తెలిసింది. మహేష్‌బాబు సరసన తొలిసారిగా అనుష్క నటిస్తున్న ఈ సినిమాపై పరిశ్రమ వర్గాల్లో భారీ అంచనాలే వ్యక్తం అవుతున్నాయి.